TELUGU

# భారత సంవిధానము

ప్రస్తావన: భారతదేశ ప్రజలమగు మేము, భారత దేశమును
సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణ
రాజ్యముగ నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన — వీటి స్వాతంత్ర్యమును,
అంతస్థులోను, అవకాశములోను సమానత్వమును,
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాతైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు సౌభ్రాత్రమును,
పెంపొందించుటకు; సత్యనిష్ఠాపూర్వకముగ తీర్మానించుకొని,

ఈ 1949 వ సంవత్సరము నవంబరు ఇరువదియారవ
దినమున మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,
ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము
చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.